# 7

# యేసుకు జరిగిన విచారణలు

## మత్తయి 26:57-27:31; మార్కు 14:53-15:20; లూకా 22:54-23:25; యోహాను 18:12-19:16

*"అనేకులు ఆయనమీద అబద్ధసాక్ష్యము పలికినను వారి సాక్ష్యములు ఒకదానికి ఒకటి సరిపడలేదు" (మార్కు 14:56).*

క్రీస్తును సిలువేసిన భయంకరమైన స్థితిని చూస్తే సిలువ యొద్దకు దారితీసిన యితర సిగ్గు విడిచిన సంఘటనలను ఉపేక్షించుతాం లేక మరచిపోదాం. యేసు ఎదుర్కొనిన విచారణలు ప్రారంభంనుండి చివరివరకు నిజాయితీగా జరిగినవి కావు! అపవాది ముఖము సిగ్గుతో ఎర్రబడునట్లు యేసు చాలా మొరటుగా మరియు మోసంతో అపహసించబడ్డాడు! అపవాది కూడా పాపమును నియంత్రించలేక పోయాడు.

ఆయన యొక్క విచారణలలోని ఈ సమయము చరిత్రయంతటిలో తక్కువ విషయమైయుంటుంది. యూదా అప్పగించాడు, పేతురు వ్యతిరేకించాడు, పదిమంది అపొస్తలులు కాపాడుకొనుటకు పారిపోయారు, బొమ్మల్లాంటి నలుగురు అధికారులు – అననీయ, కయప, పిలాతు మరియు హేరోదు – "న్యాయవాది"ని తీర్పుతీర్చారు, మరియు మిక్కిలి గౌరవింపబడు మహాసభ విచారణలేకుండా శిక్షించు గుంపు అయింది. పరిశుద్ధ పట్టణము (యెరూషలేము) మరియు న్యాయ పట్టణము (రోమా) రెండు ఐక్యముగా కలిసి చరిత్రలో గొప్ప న్యాయ ప్రహసనమును వేశారు.

యేసు ఒక్కడు మాత్రమే అదుపులో పెట్టబడియున్నాడు (యోహాను 10:17, 18; 19:10, 11). ఆయన యెరూషలేము వెళ్ళుటకు నిర్ణయించుకొని మనసు స్థిరపరచుకొన్నాడు (లూకా 9:51). ఆయన యొక్క "సమయం" వచ్చినది (యోహాను 17). తనకు సంకెళ్ళు వేయుటకు మరియు తనకు తానుగా వారిని ఉద్రేకపరచుచు ఆయనపై చర్య తీసుకొనునట్లుగా తన శత్రువులను బలవంతపెట్టాడు. మనము దీనిని చూడగలమా?

ఈ రోజు క్రీస్తు ఒక ప్రియమైనవాడుగా, మృధువుగా, చక్కని యేసుగా తగ్గించబడినాడు. లేదు! ఆయన "మనుష్యులలో ఒక మనిషి," మహిమపరచబడిన బలహీనుడు కాడు. అపవాదిని, యూదా మతంను, మరియు లోకమంతటిని ఆయన వశపరచుకొని – విజయం పొందాడు. ఆయన ఎవరియొద్దనుండి పారిపోయినవాడు కాడు!

*యూదా మతము* (యెరూషలేము) నీతియందు మరియు ఆత్మీయంగాను దివాల తీయబడియుంది. మనం మనిషి యొక్క చెడుతనమందు అతని పథనమును చూడగా,

దేవునిని ఆయన పరిపూర్ణతయందు చూడవచ్చు. ఇదే కృప యొక్క మహిమ. యేసు పట్టణములోకి రహస్యంగా జారుకోలేదు లేదా మూల గదిలోనికి వెళ్ళి దాగుకోలేదు. బహిరంగంగానే దేవాలయమును శుభ్రపరచాడు (మత్తయి 21:12, 13; మార్కు 11:15–17; లూకా 19:45, 46). యూదులు అవినీతిలో చాలా లోతుగా మునిగి పోయి ఉన్నారు గనుక వారు దేవాలయమును పశువులను వేలం వేసే స్థలంగా మార్చివేశారు. యేసు, ఒక్కడే, దానిని ఆపినాడు. ఎంతటి ధైర్యము! ఎంతటి బలమండ ి! యెరూషలేము పట్టణము లోపలనే ఆయన “న్యాయ తీర్పు ఉపమానములను” బోధించాడు. యేసునందు తాటస్థ్యం లేదు – నీవు ఆయనను అంగీకరించినా లేదా ఆయనను ఒక సిలువ మీద వేసినా! ఆయన శత్రువులు, “ఆయనను గద్దించుడి” అని చెప్పలేదు. “ఆయనను చంపండి!” అని చెప్పారు.

యేసువలన *మతనాయకులు,* “చమత్కారములలో భీతి చెందారు.” ఆయన ఆశ్చర్యకార్యములు తొలగించలేనివి. యేసును గూర్చిన సత్యమునకు విరోధంగా మరియు జాలి లేనిదిగా యెరూషలేము ఉంది. మతాధికారులు ఆయనపైగాని లేదా ఆయన పరిచర్యమీద గాని అధికారము కలిగి లేరు.

పస్కా పండుగ జరుగు సమయములో హింస జరుగుట ఎవరు కోరుకోరు. పస్కా పండుగ జరుగునప్పుడు యేసును చంపాలని యూదులు కోరుకొనియున్నటైతే, వారు ప్రణాళిక సిద్ధపరచుకొనియుండేవారు మరియు దానిని అమలుపరచుటకు గురువారం రాత్రి వరకు వేచియుండేవారు కాదు. ఇక్కడే ఈ సందర్భములోనే యూదా ప్రవేశించాడ ు. యేసుతో పాటు ఉంటూ మరియు యెరూషలేములో ఆయన బోధనలు విన్నాడు, యేసు తన మరణమును గూర్చి ప్రకటించిన ప్రకటనను అతను విన్నాడు. దీనినుండి మంచి వ్యాపారము చేయవచ్చని యూదా అనుకున్నాడు.

ఒక విధంగా, సమీపిస్తున్న ఆయన యొక్క మరణమును గూర్చి యేసు చేసిన ప్రకటన, అతని శత్రువులకు శుభవార్త, కాని పస్కా సమయములో వారు నిశ్చయం చేసుకోలేనందున అది వారికి బాధ కలిగించింది. జాలర్లను గూర్చి మరియు ఆయనతో ఉన్న ఇతర శిష్యులను గూర్చి వారు భయపడలేదు, కాని వారు యేసును తక్కువ అంచనా వేయలేదు. పరిసయ్యులు, “ఇదిగో లోకము ఆయన వెంట పోయినదని’ ’ చెప్పారు (యోహాను 12:19బి). అవిశ్వాసులైన యూదుల దృష్టిలో, లాజరు యొక్క పునరుత్థానము క్రీస్తు యొక్క మరణావసరత కలిగియుంది (యోహాను 11). లోకమంతటిని యేసు మార్చివేయునని వారు భయపడ్డారు!

యేసు ఇచ్చిన సత్యాలు మరియు ఆయన చేసిన ఆశ్చర్య కార్యాలు పాపులను భయపెట్టియుండును! యెరూషలేము ప్రజలందరికి మారుమనస్సు పొందుటకు దేవుడ ు వారికి అవకాశమిచ్చారు కాని వారు రుజువులను తిరస్కరించారు. యేసువలన, మతాధికారులు వారియొక్క స్థానాలను కోల్పోవడమే కాక ఆర్థికపరమైన లాభమును కోల్పోవుదురు (యోహాను 11:47, 48). యేసు ఖచ్చితంగా చనిపోవాలని కయప ప్రకటించుటలో ఆశ్చర్యము లేదు (యోహాను 11:49, 50)! “కాని యూదులు మెస్సీయ కొరకు ఎదురుచూస్తున్నారు,” అని నీవు చెప్పుదువు. అవును మరియు లేదు.

వారు దానిని గూర్చి మాట్లాడుకొన్నారు; వారు దానిని వినియోగించుకొన్నారు ... కాని మత నాయకులు కోరుకున్న చివరి విషయము దేవుడు పంపిన మెస్సీయలాంటి వానిని కోరుకొన్నారు. ఆయన వారిని "వ్యాపారమునుండి" తొలగిస్తాడని వారికి తెలుసు. అధికారముతో కూడిన గర్వము నిందపాలు చేస్తుంది. గర్విష్టి అధికారమును వదిలిపెట లేడు. వారు సత్యమును తిరస్కరించుదురు, సత్యముతో పోరాడుదురు, మరియు సత్యమును నాశనముచేయుటకు మాత్రమే ప్రయత్నించుదురు. యూదులు, క్రమాన్ని తప్పి యేసును "దోషిగా" ముద్రవేశారు. పిలాతు ఆయనయందు "దోషము లేదు" అని పలికాడు (యోహాను 18:38).

యేసు యొక్క విచారణలలో జరిగిన సులువుగా గుర్తించగలిగిన చాలా అసాధారణ నియమాల ఉల్లంఘనలు క్రింది విధంగా ఉన్నాయి:

- విచారణ ప్రారంభమునకు ముందు దోషి లేక నిర్దోషి అని నిర్ణయము చేయకూడదు.
- నేరమందు ఒకడు పట్టుబడినప్పుడు తప్ప రాత్రియందు ఎవ్వరిని అరెస్టు చేయుటకు అధికారులకు అధికారములేదు. న్యాయమూర్తులు అరెస్టు చేయుటలో పాల్గొన కూడదు.
- మరణ దండనార్హమైన విచారణలు రాత్రుల్లో జరిపించకూడదు.
- ఒక్క రోజులో నేరస్తుదని నిర్ధారించకూడదు; దోష నిర్ణయము చేయుటకు ముందు దానిని గూర్చి ఆలోచించుటకు ఒక రాత్రి తీసుకొనవలయును.
- సిలువ వేయడము యూదుల చట్టమునకు అపరిచితం.
- న్యాయవాదులు నేరస్థాపన చేయువారుగాను, పక్షమున వాదించువారుగాను ఉండాలి.
- హెబ్రీ చట్టముక్రింద ప్రజలు చేసే పుకారులను సాక్షాధారాలుగా అనుమతించరు.
- ప్రాసంగీక సాక్ష్యం గౌరవించబడదు; ఇద్దరు లేదా ముగ్గరు సాక్షులపైన ఈ హెబ్రీ చట్టము ఆధారపడును.
- సెన్హిడ్రన్ మహా సభ సభ్యులందరిలో చిన్నవాడు మొదట ఓటు వేయాలి.
- సెన్హిడ్రన్ మహా సభలోని ఒక సభ్యునికి, దోషి పక్షమున వాదించే అవకాశం కలిగించాలి.
- సెన్హిడ్రన్ మహా సభకు దోషారోపణ ప్రవేశపెట్టుటకు అధికారములేదు ... పిర్యాదులను విచారణ మాత్రమే చేయవచ్చు.
- కోర్టు కార్యక్రమాలు పండుగ దినములలో మరియు విశ్రాంతి దినములలో నిషిద్ధపరచబడినవి.
- దోషి తనకు తానుగా వ్యతిరేకముగా సాక్షమివ్వకూడదు.

- ఒక ప్రధాన యాజకుడు ఆయన వస్త్రములను చించరాదు.

దుర్మార్గులైన వారు తమకు తామే మంచివారుగా ఎంచుకొంటారు. పాపములో జీవించు మానవుడు ఎంతటి రాక్షసుడో ఆలోచించుటకు భయంకరమైనది!

## యూదుల విచారణలు

యేసుని బంధించుట యింత అవమానం కలిగించునది కానియెడల, అది హాస్యకరంగా ఉండేది. అపొస్తలుల కంటె యేసు శత్రువులే యేసు యొక్క శక్తియందు విశ్వసించారు. ఒక్క మనిషిని బంధించుటకు విచారణ లేకుండ శిక్షించు గుంపును (బహుశ ఆరు వందల కంటె ఎక్కువ మంది గల) వారు పంపించారు! సర్వసామాన్య చూపు మేర ప్రదేశమందు, యేసుని బంధించునట్లు ఆయనే వారికి సహాయపడాలి.

సర్వోన్నత న్యాయాధిపతుల మధ్య బంతివలే అటు యిటు కొట్టబడ్డాడు. ఆయనను మొదట అన్న యొద్దకు తీసుకొనివెళ్ళారు. ఈ ప్రధాన యాజకుడు జీవిత కాలంవరకు నియమింపబడ్డాడు కాని అతని అవినీతి అతనిని తొలిగించింది. అతను యింకా బిరుదులేని వాడైయున్నప్పటికి, అతడు అధికారంగల మనిషి.

అన్న యేసును కయప యొద్దకు పంపించాడు. యేసు మత సంబంధమైన కారణమును బట్టి కాక, రాజకీయమైన అవినీతినిబట్టే విచారణలో ఉంచారని అర్థమవుతుంది. అన్న యొక్క అల్లుడైన కయప ఆ సంవత్సరమందు ప్రధాన యాజకుడ ుగా ఉన్నాడు. అన్న అధికారంగలవాడు, భయపడుతున్నాడు, ద్వేషింపబడ్డాడు. యితని "పనిమీద ఉన్న యువకుడైన" కయప, సంపూర్ణంగా అన్న స్వాధీనంలో ఉన్నాడు.

గర్విష్ఠులు, అహంకారులు, మాటలకు మించి ఊహించు యూదా నాయకులు తమ స్వరకర్తను పోగొట్టుకొన్నారు. క్రూరంగా, యేసు పై ఉమ్మివేసారు, లెంపకాయ కొట్టారు, పిడిగుద్దులు గుద్దారు, దూషించారు. ఆయనను నిందిస్తూ కన్నులు మూసుకొని ప్రవచించమన్నారు (మత్తయి 26:67, 68; మార్కు 14:65; లూకా 22:63-65). నిందించుటను, లెంపకాయలను మనం సహించగలం కాని ఉమ్మివేయుటను గూర్చో? ఉమ్మి వేయుటను ఎవడు సహించగలడు? దేవుడు ఎలాగు సహించగలడు? యేసు ఉమ్మివేయుటను ప్రవచించాడు (మార్కు 10:34; లూకా 18:32). అతని ప్రవచనం నిజమైయింది. యూదా నాయకులు ఆయన ముఖము మీద ఉమ్మి వేసారు. రోమా సైనికులు ఆయన మీద ఉమ్మి వేసారు (మత్తయి 26:67; 27:30; మార్కు 15:19). చిరాకు పుట్టించునది! దేవుని కృప దేనినైనా సహించును, *ఉమ్మి* వేయబడుటతో సహా!

పేతురు "అపవాది అగ్ని" వలన తనను తాను ఉత్తేజపరచుకొన్నాడు (చూడు మార్కు 14:54; లూకా 22:55; యోహాను 18:18, 25). అలా చేయడంవలన, క్రీస్తు కంటె శత్రువునకు అతడు దగ్గర చేసుకొన్నాడు, *నీవు ఎక్కడ ఉన్నావు, మరియు ఎవరితో నీ సమయాన్ని గడుపుతున్నావో ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండు.*

యిది జరిగిన వెనువెంటనే, పేతురు యేసును ఎరుగనని ముమ్మారు చెప్పాడు.

తరువాత కోడి కూసెను మరియు సాతాను హెచ్చింపబడెను. యేసుని విచారణనుండి మరొక విచారణకు తీసికొనివెళ్ళారు. కయప యొద్దనుండి మహా సభకు యేసును తీసికొనిపోవుచుండగా, పేతురు ఉన్న స్థలము దగ్గరకు ఆయనను తీసికొనివెళ్ళిరి. యేసు తిరిగి, పేతురు వైపు చూచాడు, మరియు అపొస్తలుని హృదయం కరిగిపోయింది. అతడు బయటకు వెళ్ళి తాను చేసిన దాని విషయమై ఏడ్చాడు (లూకా 22:61, 62).

యూదుల న్యాయస్థానమును ఒకప్పుడు గొప్ప మహా సభగా పొగిడేవారు. అది డెబ్బది ఒక్క గౌరవనీయులైన సభ్యులుగలది. ఆ రోజు వారి ప్రముఖ స్థానాలు ముగించబడ్డాయి. కయప, అతి సాహసంతో, ప్రమాణ పూర్వకంగా యేసును తనకు తానే విరోధంగా సాక్ష్యం చెప్పుకోమని బలవంత పెట్టాడు (మత్తయి 26:62–64). యేసు వారి నేరారోపణలను అంగీకరించటం మాత్రమే గాక అతనిపై నేరాలను స్థాపించునట్టు వారికి మరికొన్ని ఆధారాలను యిచ్చాడు: "ఇది మొదలుకొని మనుష్య కుమారుడు సర్వశక్తుని కుడిపార్శ్వమున కూర్చుండుటయు, ఆకాశ మేఘారూఢుడై వచ్చుటయు మీరు చూతురని చెప్పెను" (మత్తయి 22:64). దానితో, యూదులు అతనిని పిలాతునొద్దకు పంపారు!

పిలాతు యేసుని అడిగిన ఒక్క ప్రశ్నయందు యూదుల అధికారులందరు ఆసక్తితో ఉన్నారు: "నీవు యూదుల రాజువా?" ఒక వేళ దోషారోపణ చేసియుండని యెడల, ఏమి అడగాలని పిలాతు ఎలాగు ఎరిగియుండగలడు? బహుశ, ప్రధాన యాజకుడైన కయప మాత్రమే దానిని చేసియుండేవాడు. మరియు, పిలాతు భార్య యొక్క దుఃఖకరమైన కల ఎలాగు అర్థవంతమైనదిగా ఉండును (మత్తయి 27:19)? పిలాతు విచారణను తిరిగి ప్రారంభించినప్పుడు ఎందుకు యూదా నాయకులు అవమానపరచబడ్డారో యిది వివరిస్తుంది. ఏదో లావాదేవీలు జరిగియుండవచ్చునని యూదులు అనుకొన్నారు!

## రోమీయుల విచారణలు

పొంతు పిలాతు యూదులను ద్వేషించాడు, మరియు వారు అతనిని ద్వేషించారు. వారు ఒకరినొకరు వాదించుకొంటూ మరియు వాదనను గెలుచుటకు వారిరువురు ఏమైనా చేయుదురు. గతంలో జరిగిన తప్పులను దృష్టిలో ఉంచుకొని, పిలాతు చాలా జాగ్రత్తగా ఉండవలసియుండినది. యూదులు రక్తమును కోరుచున్నారు; పిలాతు తన రాజకీయ హోదాను కాపాడుకొనుటకు కోరుకొంటున్నాడు.

ఒక రాజకీయ ద్రోహానికి యూదులు దేవదూషణ గూర్చిన నేరారోపణను మార్చుకొన్నారు. ఈ మోసకరమైన కుట్రయందు పాలుపంచుకొనకుండా ఉండుటకు పిలాతు ప్రయత్నించాడు, అయినప్పటికి తను అలాగుండలేకపోయాడు. ఇతరులు తీర్పు తీర్చాలని కోరుకొన్నాడు, మరియు వారు తిరస్కరించారు. అతను మరల మరలా యేసు "నిర్దోషియని" ప్రకటించాడు. పూర్తి నిరాశతో, అతను యేసును హేరోదునొద్దకు పంపాడు.

హేరోదు అడిగిన మాజిక్ షోను యేసు ఒప్పుకోలేదు. హేరోదు చేయగలిగినదంతా యేసును తిరిగి పిలాతువద్దకు పంపడమే. ఈ ప్రక్రియవలన పొందిన ఒకే విషయమేమిటంటే పిలాతు మరియు హేరోదులు స్నేహితులైయ్యారు (లూకా 23:12).

యేసు యొక్క మౌనమైన ప్రశాంతతకు పిలాతు ఆశ్చర్యపోయాడు. బరబ్బను ఉపయోగించుకొనుచూ, యూదులకు అనుకూలముగా యేసును విడిచిపెట్టుటకు ప్రయత్నించాడు. దానిని వారు తిరస్కరించారు. ఒక సాధారణ హంతకుడైన బరబ్బను విడిచి పెట్టుటకు వారు కోరుకొన్నారు! ప్రజలు ఎల్లప్పుడు బరబ్బనునే కోరుకొంటారు.

యూదులు గెలిచారు కాని తప్పిపోయారు. "కైసరు తప్ప మాకు వేరొక రాజు లేరని" ప్రకటించారు (యోహాను 19:15). కైసరు కొరకు వారు దేవునిని త్యజించారు. వారు ద్వేషించిన వాని వైపు తలవంచి, బిగ్గరగా అరచుచు, "వాని రక్తము మా మీదను మా పిల్లలమీదను ఉండునుగాక" అనిరి (మత్తయి 27:25).

"నిర్దోషియైన" యేసును పిలాతు సిలువ వేయుటకిచ్చాడు! అతను తన చేతులు కడుగుకొన్నాడు; యేసు ఇతరుల పాదములు కడిగినాడు. ఏమి వ్యత్యాసమో!

పిలాతు యూదుల యిష్టమునకు తలవంచాడు. ఇది నేరములలో నేరము! యూదులవలే విచారించకుండ అభిప్రాయమును ఏర్పర్చుకోకు, హేరోదు వలే హేళన చేయకు, లేదా వెన్నెముక లేని పిలాతువలెనుండకు. పిలాతు ఆత్మహత్యచేసుకొన్నాడని యిసుబియస్[1] అను చరిత్రకారుడు చెప్పాడు. దేవుడు యెరూషలేమును (క్రీ.శ. 67-70లో టైటస్ మరియు రోమా సైన్యంను ఉపయోగించి) తుడిచి వేశాడు. కనుక దేవునితో గందరగోళం సృష్టించకు!

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

సూచన

[1]Eusebius *Ecclesiastical History* 2.7.